# పాఠశాల ప్రతిభావంతులకు నగదు బహుమతుల ప్రదానం





**తనకల్లు ఆగస్టు 15 నేటి దర్శిని**
తనకల్లులోని శ్రీ గోవిందు నరసింహ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషికాలు అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి యోగి తన సొంత నిధులతో ఈ బహుమతులను ఏర్పాటు చేశారు.
పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి నలుగురు విద్యార్థులకు వరుసగా నగదు బహుమతులు పంపిణీ చేశారు.
మొదటి స్థానం (565 మార్కులు): గణేష్ ఆచారి -- 10,000 రూపాయలు
రెండో స్థానం (558 మార్కులు): గౌతమ్ -- 7,000 రూపాయలు
మూడో స్థానం (542 మార్కులు): కుమారి వర్షిత -- 5,000 రూపాయలు
నాలుగో స్థానం (540 మార్కులు): కుమారి క్రాంతి కిరణ్ రెడ్డి -- 3,000 రూపాయలు
దీంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 200 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా యోగి మాట్లాడుతూ, చదువు చెప్పిన పాఠశాల రుణం తీర్చుకోవడానికి, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి తాము ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి, భారత సైనిక ఉద్యోగి కృష్ణ చైతన్యతో పాటు ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**శిరివెళ్ళ.ఆగస్టు 15 నేటి దర్శిని**



మండల కేంద్రంలోని శిరివెళ్ళ మెట్ట వద్ద 80వస్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సోషల్ వర్కర్ మరియు శిరివెళ్ళ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు నిజాముద్దీన్ ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై మధుసూధన.ఈ సందర్భంగా ఎస్సై మధుసూధన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఎందరో మహానుభావుల త్యాగాల పోరాటాల ఫలితాలే ఈ స్వాతంత్రం అని ఆయన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు బీరువాల భాషా , శిరివెళ్ల గ్రామ నాయకులు పెసరాయి చాంద్ బాషా, బిసి ఫిదా హుస్సేన్ మరియు ఇతర గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆవోపా ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంతకల్లు, ఆగస్టు 15 నేటి దర్శిని**



ఆవోపా ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర పోరాటంలో ఆత్మబలి దానాలు చేసిన వారి గురించి వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆత్మ శాంతికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర నాయకులు లోకేంద్రనాథ్, గుంతకల్లు ఆవోపా అధ్యక్షులు ధారా రామ్మోహన్, కార్యదర్శి కొప్పరపు సుబ్రమణ్యం, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కృపాకర్, కోశాధికారి మేడం వెంకటేశ్వర్లు, అవోపా, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గుంతకల్లు వన్ టౌన్ కానిస్టేబుల్ ఎల్లప్పకు సేవా పతకం

**గుంతకల్లు, ఆగస్టు 15 నేటి దర్శిని**



గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ఎం ఎల్లప్ప విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున సేవా ప తకానికి ఎంపికయ్యారు. ఇందులో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శనివారం అనంతపురం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా కానిస్టేబుల్ ఎల్లప్ప ఈ సేవ పతకాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా ఎల్లప్ప సేవా పతకం అందుకోవడం పట్ల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆయన సన్నిహితులు అభినందనలు తెలియజేశారు.

# జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రివెన్షన్ యూనిట్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అమలాపురం, ఆగస్టు 15 నేటి దర్శిని**
80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రివెన్షన్ యూనిట్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో ఈదరపల్లి హనుమాన్ థియేటర్ రోడ్ లో ఉన్న జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ టీఏ కార్యాలయం వద్ద కమ్యూనిటీ సభ్యులు చేతుల మీదుగా జెండా వందన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు అమలాపురం ఏరియా హాస్పిటల్ డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ జి. కవిత ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను మననం చేసుకున్నారు.అనంతరం కమ్యూనిటీ సభ్యుల చేతులమీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనకల్యాణ్వెల్ఫేర్ సొసైటీ టి ఐ ప్రాజెక్ట్



మేనేజర్ జి. శ్రీను మాట్లాడుతూ హై రిస్క్ గ్రూప్స్ లో కోనసీమ జిల్లా వ్యాప్తంగా హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ కొరకు 2008 నుండీ జనకల్యాణ్ సంస్థ పని చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినో త్సవ సందర్భంగా కమ్యూనిటీ సభ్యుల చేతులమీదుగా జెండా వందన కార్యక్రమం చెయ్యటంతో పాటు సంస్థ పరంగా కమ్యూనిటీ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కు ముఖ్యంగా హెచ్ ఐ వి ఎయిడ్స్ మరియు సుఖవ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వ పరంగా ఆరోగ్య సేవలను అందజేయడానికి కృషి చేస్తామని కార్యక్రమంలో మాట్లాడారు. ముఖ్యంగా జెండా వందన కార్యక్రమంను ట్రాన్సజెండర్ కమ్యూనిటి నాయికి అయిన వాసంశెట్టి అప్సరా చేతుల మీదుగా ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనకల్యాణ్ టి ఐ స్టాఫ్ కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తాళ్లరేవులో స్నేహశీల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**తాళ్లరేవు,ఆగస్టు 15,( నేటి దర్శిని )**
కాకినాడ జిల్లా తాళ్లరేవు బాబాజీనగర్లో స్నేహశీల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా. అద్దంకి రంజిత్ ఓఫిర్ స్ఫూర్తితో అగాపే సంపూర్ణ సువార్త సంఘం వారిచే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండా వందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, స్నేహశీల చారిటబుల్ ట్రస్ట్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ యేసుదాస్ లక్కోజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాస్టర్ యేసుదాస్ లక్కోజు మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. ఐక్యంగా పోరాడి సాధించుకున్న ఈ స్వాతంత్ర్యాన్ని ఐకమత్యంతో కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని పేర్కొన్నారు. అలాగే మహాత్మా గాంధీజీ అహింసా సిద్ధాంతాన్ని బైబిల్ బోధనల ద్వారా ప్రభావితం చేసుకున్నారనే విషయాలు ఆయన జీవిత చరిత్రను పరిశీలిస్తే తెలుస్తాయని కాబట్టి ప్రజలందరూ హింసాత్మక విధానం విడిచిపెట్టి అహింసావాదులుగా మారాలని పాస్టర్ యేసుదాస్ లక్కోజు తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్కోజు జ్యోతిదాస్, ఐపిబిపి ఉమెన్స్ వింగ్, బొడ్డు భాగ్యరాజు, స్నేహసీల చారిటబుల్ ట్రస్ట్ కాకినాడ జిల్లా అధ్యక్షులు, ట్రస్ట్ సభ్యులు, అగాపే సంపూర్ణ సువార్త సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హంద్రీనీవా కాలువలో జలహారతి..



**ఉరవకొండ రూరల్, ఆగస్టు 15 నేటి దర్శిని**
రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా కాలువకు కృష్ణా జలాలను మళ్లించడంతో మండలంలోని లత్తవరం గ్రామం వద్ద ఉన్న కాలువలో శనివారం మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప ఆధ్వర్యంలో గంగాపూజ నిర్వహించి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లత్తవరం గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామచంద్ర యాదవ్, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి చాటిన రైతన్నలు

**చిలమత్తూరు ఆగస్టు 15 నేటి దర్శిని**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కోడూరు పంచాయతీ ముద్దప్పపల్లి గ్రామానికి చెందిన రైతులు వినూత్నంగా దేశభక్తిని చాటారు. వేరుశనగ పంటలో కలుపు మొక్కలను తొలగించే పనుల్లో నిమగ్నమైన రైతులు తమ రెండు ఎద్దుల కొమ్మలకు జాతీయ జెండాలను కట్టి వ్యవసాయ పనులు చేపట్టారు. జాతీయ జెండాలతో అలంకరించిన ఎద్దులతో పొలంలో రైతులు వ్యవసాయ పనులు చేస్తున్న దృశ్యం ఆకట్టుకుంది. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని పల్లె జీవనంతో మేళవిస్తూ రైతులు ప్రదర్శించిన దేశభక్తిని గ్రామస్థులు అభినందించారు.

## బీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా చట్టాలు,హక్కులపై సామూహిక ప్రచార కార్యక్రమం




**ముమ్మిడివరం, ఆగస్టు 15 నేటి దర్శిని**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని ఐపోలవరం మండలం ఎదురులంక గ్రామంలో బీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా చట్టాలు మరియు హక్కులు, బాల్యవివాహాలు మరియు కౌమార గర్భాలపై సామూహిక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీమాబాయి మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసంశెట్టి నందివర్ధన మాట్లాడుతూ మహిళలు బాలికలు చట్టాలను మరియు హక్కులపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకొని,సక్రమంగా సద్వినియోగం చేసుకోవడం ద్వారా న్యాయం పొందవచ్చునని వివరించారు. ఈ సందర్భంగా మహిళలు బాలికల చట్టాలు మరియు హక్కులకు మద్దతుగా నినాదాలు చేశారు. మహిళలు బాలికల హక్కులు కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని మహిళలు మరియు బీమాబాయి మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు.


## ధీరుభాయ్ అంబానీ ఎర్లీ ఇంటర్వెన్షన్,ఉమా ఎడ్యుకేషనల్ సెంటర్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తాళ్ళరేవు, ఆగస్టు 15 నేటి దర్శిని**
కాకినాడ జిల్లా మండల కేంద్రమైన తాళ్లరేవులో బైపాస్ రహదారిలో గల ధీరూభాయ్ అంబానీ ఎర్లీ ఇంటర్వెన్షన్ మరియు ఎడ్యుకేషనల్ సెంటర్ ప్రత్యేక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు చురుకుగా పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థులకు స్వాతంత్ర్యం, దేశభక్తి, జాతీయ ఐక్యత మరియు దేశం పట్ల గౌరవం గురించి అవగాహన కలిగింది.విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అందరి భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ప్రత్యేక పాఠశాల ఇన్చార్జ్ స్టీఫెన్,ఫిజియోథెరపిస్ట్ శ్రీకాంత్,స్పెషల్ ఎడ్యుకేటర్లు ఉదయ్ కుమారి, అమల,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

**ఉరవకొండ రూరల్, ఆగస్టు 15 నేటి దర్శిని**



ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఉరవకొండ వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు అన్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల వ్యవసాయ కార్యాలయం, ఉరవకొండ వ్యవసాయ డివిజన్ కార్యాలయం, ఉరవకొండ ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉరవకొండ వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. అన్నదాతలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, ఏఈవోలు భరత్‌రాజ్, రామన్న, ప్రియాంక, శిరీష్, వెంకటనారాయణ, జూనియర్ అసిస్టెంట్ వెంకటమ్మ, ఆత్మ సిబ్బంది కిన్నెర, అటెండర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

